క్లుప్తంగా

నేడు రథోత్సవం

మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో గల శ్రీఅలివేలు మంగ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కంటి వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, సుభాష్, యూత్ ప్రతినిధులు

నకిరేకల్ : పట్టణంలోని చీమలగడ్డలో సుభాష్‌యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉషోదయ లేజర్ ఐ ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సికిందర్ పాషా 250మందికి కంటి పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పోషకాహార లోపంతో జీవనశైలిలో మార్పులు రావడంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సుభాష్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటం

చిట్యాల : ప్రజల సమస్యలపై సీపీఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్ అన్నారు. ఆదివారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు సీపీఎంలో చేరగా వారికి కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అర్రూరీ శ్రీను, పంది నరేష్, అర్రూరీ దుర్గయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, ఆడెపు రమేష్, దేశబోయిన నర్సింహ, మామిడి రాములు, అర్రూరీ శంభయ్య, దేశబోయిన లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



ఏరియా ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న సంఘం నాయకులు

నకిరేకల్ : పట్టణంలో టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకులు జెండావిష్కరణ చేశారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు టి.నర్సింహామూర్తి, రాకేష్, శ్రీనివాస్, రవికుమార్, ప్రతినిధులు తిరుమలయ్య, వీర్లపాటి శ్రీనివాస్, కిషోర్, బాలాజీ, సత్యనారాయణ, శంకర్, చక్రపాణి, భరత్, ప్రభాకర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా నర్సింహ



నర్సింహను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

నాంపల్లి : మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన దాచపల్లి నర్సింహ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నల్లగొండలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయనను ఎనుకున్నట్లు ఎన్నికల అధికారి నలగొండ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆయనకు నియామక పత్రం అందజేశారు.

ఆలేటి శ్రీనివాస్‌కు సన్మానం



సన్మానం పొందుతున్న శ్రీనివాస్

శాలిగౌరారం : మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు, పవన్‌సాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యజమాని డాక్టర్ ఆలేటి శ్రీనివాస్‌ను బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఘనంగా సన్మానించారు. యాదవ రాజ్యాధికార సాధన సమితి, బీసీ ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీసీవై పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బోడ రామచంద్ర యాదవ్, బీపీ మండల్ మనుమడు సూరజ్ యాదవ్ మండల్ శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గుర్తించి సన్మానించినట్లు ఆయన తెలిపారు.

నిలిచిన బీటీరోడ్ల నిర్మాణం

- కంకరపరిచి, కల్వర్టులు నిర్మించి వదిలేసిన కాంట్రాక్టర్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

మునుగోడు : మునుగోడు డివిజన్ పరిధిలోని మునుగోడు, చండూరు మండలాల్లోని 20గ్రామాల 39.77కిలోమీటర్ల పొడవున నూతన రోడ్ల నిర్మాణానికి ఏడాది క్రితం ప్రభుత్వం నుంచి రూ.35.76కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ పనులను సంబంధిత కాంట్రాక్టర్లు గత ఆరు నెలల క్రితం ప్రారంభించి మూడు నెలల పాటు ముమ్మరంగా కొనసాగించారు. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తూ మా గ్రామానికి నూతనంగా బీటీరోడ్డు వస్తుందని ఆనందపడ్డారు. కానీ ఆ ఆనందం మూన్నాళ్ల ముచ్చటగానే మారిపోయింది. రెండు నెలల నుంచి మండలంలోని ఏ ఒక నూతన బీటీ రోడ్డు పనికూడా ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాలకు వెళ్లే రోడ్లులో కంకరపరిచి వదిలేశారు, అదే విధంగా మరికొన్ని మార్గాలలో కల్వర్టులు నిర్మించి వదిలేశారు. మరికొన్ని గ్రామాలకు వెళ్లే రోడ్ల వెంట కంపచెట్లు తొలగించి పనులు నిలిపివేశారు. కంకరపరిచి వదిలేసిన రోడ్లలో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నిలిచిన బీటీరోడ్ల నిర్మాణం పనులు తిరిగి ప్రారంభించి త్వరలో పూర్తిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



కంకర వేసి వదిలేసిన పులిపలుపుల - ఊకొండి ఎక్స్‌రోడ్డు



నేరటోనిగూడెం వెళ్లే రోడ్డులో కల్వర్టుల నిర్మాణం చేసి వదిలేసిన కాంట్రాక్టర్



రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తీసి మట్టిపోసి వదిలేసిన రత్తిపల్లి వెళ్లే రోడ్డు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మేటిచందాపురం పరిధిలోని ఇందుర్తిలో గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ప్రీతి, మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్నరవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నేను నిత్యం నిజాయితీగా ప్రజలు బాగోగులు ఆలోచించడంలో వెనుకడుగు వేయబోనన్నారు. నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉండి రాచరిక పాలన చేస్తే సహించాం, ఇప్పుడు కూడా కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులు పెడితే మంచితనాన్ని చేతకాని తనంగా తీసుకోరాదని హెచ్చరించారు. అనంతరం మండలంలోని తమ్మడపల్లిలో శ్రీఅలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కల్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యయాదవ్, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, వెంకంపేట బాలయ్య, మెండు దీపికారెడ్డి, పగడాల లింగయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, కుంభం సురేందర్‌రెడ్డి, ఏర్పుల యాదయ్య, పదం రవి, మానుపాటి శంకర్, శివ, వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసేవారికే అవకాశాలు

చండూరు : క్రమశిక్షణతో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తే అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి 15మందితో ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. చైర్మన్‌గా ఎంతో మంది పోటీపడినా పార్టీ కార్యకర్తగా క్రమశిక్షణకు మారుపేరుగా దోటి నారాయణ ఉన్నందునే ఆయనకు చైర్మన్‌గా అవకాశం దక్కిందన్నారు. స్థానిక సంస్థల్లో అందరికి అవకాశాలు దక్కుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. రాబోయే రోజుల్లో కూడా కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు నలపరాజు రామలింగయ్య, భూతరాజు ఆంజనేయులు, తలారి నర్సింహ, మోదుగు బాల్‌రెడ్డి, లోడె రవిగౌడ్, మెగావత్ బిచ్చానాయక్, ఉప్పరబోయిన నర్సింహ, కుంభం చెన్నారెడ్డి, బొమ్మరగోని మంగమ్మ, షేక్ అహ్మద్, కర్నాటి నారాయణ, దామోదర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చండూరు : ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



గులాబీ కండుగా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలోని 19వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో ఆదివారం స్థానికంగా బీఆర్ఎస్‌లో చేరారు. వార్డుకు చెందిన వింజమూరి లక్ష్మణ్ సులోచన, విప్లవ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీగా చేరారు. అదే విధంగా బీజేపీ పట్టణ కార్యదర్శి ప్రసాద్ రాథోడ్ ఆధ్వర్యంలో 40కుటుంబాలు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరగా వారందరికి జగదీశ్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

శివాలయం చైర్మన్‌గా జేజయ్య



జేజయ్య

కేతేపల్లి : మండల కేంద్రంలోని శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా సంకోజు జేజయ్య ఎన్నికయ్యారు. ఆలయ చైర్మన్ పదవి కోసం ఆదివారం ఆలయంలో రహస్య బ్యాలెట్ పద్ధతిన పోలింగ్ నిర్వహించారు. కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన చందా రాంమూర్తి, సంజోజు జేజయ్య పోటీలో నిచిచారు. ఓటింగ్‌లో మొత్తం 54మంది పాల్గొనగా జేజయ్యకు 32 ఓట్లు, రాంమూర్తికి 22 ఓట్లు వచ్చాయి. ఎన్నిక సందర్భంగా శాలిగౌరారం ఎస్ఐ ఆధ్వర్యంలో మండల పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి



పాదయాత్ర చేస్తున్న సీపీఎం నాయకులు

కట్టంగూర్ : మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలో చేపట్టిన ప్రజా పోరుబాట పాదయాత్ర రెండో రోజు ఆదివారం పలు గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా నాయకులు ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. మండలంలో చేనేత పరిశ్రమలకు, మరమరాలకు ప్రభుత్వ పరంగా రుణాలు, సబ్సిడీ అందించి ఆదుకోవాలని కోరారు. పాదయాత్రలో గుండుగుంట్ల రామకృష్ణ, చిలుముల రామస్వామి, మురారి మోహన్, గడగోజు రవీంద్రాచారి, ఇటికాల సురేందర్, కట్ట బక్కయ్య, జాల రమేష్ ఉన్నారు.

ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

నల్లగొండ టౌన్ : ఉద్యమకారుల ఫోరమ్ ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో ప్లీనరీకి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఉద్యమకారుల బస్సుయాత్రకు ఎన్జీ కాలేజీ వద్ద స్వాగతం పలికి శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాసరి వెంకన్న, ఉపాధ్యక్షుడు అంజయ్య, మైనార్టీ రాష్ట్ర నాయకులు చాంద్‌పాషా, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రామకృష్ణ, తెలంగాణ సత్యం, లింగయ్య, మలపరాజు శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, రమేష్‌చారి, భార్గవ్, వంటిపాక యాదగిరి, ముజీబ్, యాదయ్య, రమేష్, రాములు పాల్గొన్నారు.

ఈదురుగాలులు.. వడగండ్ల వర్షం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- నేలకూలిన విద్యుత్ స్తంభాలు
- వడగండ్లకు రాలిన వరిధాన్యం

నకిరేకల్ / శాలిగౌరారం/ కేతేపల్లి : నకిరేకల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో వడగండ్ల వర్షం కురిసింది. ఆయా గ్రామాల్లోని మామిడి చెట్లు నేలకూలాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం రాశులు, బస్తాలు తడిసిముద్దయ్యాయి. కోత దశలో ఉన్న వరిపంటకు నష్టంవాటిల్లింది. ఆయా గ్రామాల్లో ఇళ్ల రేకుల లేచిపోయాయి. అదే విధంగా పలు గ్రామాలకు వెళ్లే రోడ్లలో చెట్లు అడ్డంగా నేలవాలాయి. శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో ధాన్యం కొట్టుకుపోయింది.



శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్‌యార్డులో నీటిలో ఉన్న ధాన్యంరాశి



శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్‌యార్డులో వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం



నకిరేకల్ : పాలెంలో నేలకూలిన విద్యుత్ స్తంభం



కొట్టుకుపోయిన ధాన్యం ఎత్తుతున్న మహిళ



కేతేపల్లి : కొర్లపహాడ్‌లో తడిసిన ధాన్యం



శాలిగౌరారం : పెర్కకొండారంలో గాలులకు కూలిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్

ప్రతిఒక్కరూ మహనీయుల బాటలో నడవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



తాటికల్‌లో మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ప్రతిఒక్కరూ మహనీయుల బాటలో నడుస్తూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని తాటికల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాలను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుకులంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేశారని గుర్తుచేశారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు అట్టడుగు వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. సమసమాజ సమానత్వం కోసం జ్యోతిబాపూలే, రాజ్యాంగ ఫలాలను అమలుచేయడం కోసం బాబా జగ్జీవన్‌రామ్ కృషి మరువలేనిదన్నారు. ఎస్సీకాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గాదగోని కొండయ్య అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, రైతు కూలీ సంఘ నేత బొమ్మకంటి కోమరయ్య, మామిడి సర్వయ్య, చెనగాని సుధాకర్, మహీందర్, బొజ్జ సుందర్, లింగాల వెంకన్న, విగ్రహాల కమిటీ ప్రతినిధులు బొంగురాల యాదయ్య, జిల్లా ఆనంద్, మాగి విద్యాసాగర్, జిల్లా రవి, శ్రీను, భిక్షం, పాలడగు సీతా వెంకటయ్య, పాల్గొన్నారు.



విగ్రహాలకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

తాటికల్ గ్రామంలో జరిగిన విగ్రహాల ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూలమాలలు వేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

నల్లగొండ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్నబియ్యం పథకం పేద ప్రజలకు వరం లాంటిదని, ఈ పథకంతో అన్ని వర్గాల పేద ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ క్రమం తప్పకుండా అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుండగా వాటిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ విషపు ప్రచారం చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విలువైన భూములను అమ్ముకుందని, ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. ఉచిత సన్నబియ్యం పథకం పంపిణీ చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మోదీ ప్రభుత్వంలో అంబేద్కర్‌కు గౌరవం

నల్లగొండ టూటౌన్ : కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్‌ను గౌరవిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని భాస్కర్ టాకీస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని బీజేపీ నాయకులు ఆదివారం నీటితో కడిగి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అంబేద్కర్ విగ్రహాలను బీజేపీ ఆధ్వర్యంలో శుభ్రం చేసినట్లు తెలిపారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్‌ను గౌరవిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, పాతెపాక లింగస్వామి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి



విద్యార్థులకు డిక్షనరీలు అందజేస్తున్న శ్రీనివాస్

చిట్యాల : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో గురుకుల ఐదోతరగతి ప్రవేశాలకు సీట్లు పొందిన విద్యార్థులను విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించి వారికి డిక్షనరీలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన సుమారు 16మంది విద్యార్థులు గురుకులాలలో సీట్లు సాధించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో నకిరేకంటి సతీష్, పబ్బతి సిద్ధార్థ, మానస, సయ్యద్ అమీషా, నిఖిత ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా ఏడో మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా దోటి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సకినాల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా గుండె రవి, నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నూనె వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా రెవల్లి యాదయ్య, బెల్లం శివయ్య, అలమోని మల్లయ్య, కోశాధికారిగా ఈద రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా 46మందిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ఆన్‌లైన్ విధానం రద్దు చేసి, పెండింగ్ లో ఉన్న క్లైమ్‌లను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21, 22తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కట్టంగూర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



నల్లగొండ : సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



చిట్యాల : వట్టిమర్తిలో..

నల్లగొండ : పట్టణంలోని గొల్లగూడ డైట్ హైస్కూల్‌లో 1999 -2000సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పట్టణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులంతా ఒక్కచోట చేరి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైట్ హైస్కూల్ గొల్లగూడ రిటైర్డ్ హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, నాగార్జున డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, విద్యార్థులు వసంత, కవిత, రాంబాబు, శేఖర్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని ముత్యాలమ్మగూడెం జీపీ పరిధి చిన్నపురి గ్రామంలో గల పోప్‌పాల్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సరదాగా గడిపారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమెంటోలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ ఆర్.పాపయ్య, ఉపాధ్యాయులు కొంక ప్రవీణ్, నర్సింహారెడ్డి, నాగేశ్వర్ రావు, లూయిస్‌మేరీ, శౌరమ్మ, శోభ, విమల, లలిత, వెంకటమోహన్, పూర్వ విద్యార్థులు శంకర్, పాండు, రామచారి, శరత్, జాన్‌పాల్, ప్రసన్న, వాణీ తదితరులు ఉన్నారు.

వట్టిమర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో 2002-2003 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి తరగతి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు చదువు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులు బురహానుద్దీన్, నీలం రెడ్డి, రవీంద్రనాథ్, యాదయ్య, శ్రీరాములు, లవేందర్‌రెడ్డి, సత్తయ్య, పద్మ, శైలజ, జ్యోతిలకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.